# నీళ్ళుపోసేవాడు

చంద్రం




ఆంధ్ర దేశంలో అంతగా అభివృద్ధిచెందని ఒకానొక బస్తీ. అందులో వెనుకబడ్డ (సంపాదనలోనే సుమా) తరగతుల వాళ్ళుండే పేట ఆ పేట గౌరవ ప్రతిష్ఠల్ని సర్వతోముఖంగా చాటిచెప్పగల మురికికాల్వల యిరుకువీధి దానిలో - ముఖ్యంగా తక్కువ రాబడీ, ఎక్కువ ఖర్చులతో సతమతమైపోతూ, కుటుంబ భారాన్ని ఈదలేక ఈదుతున్న నాలాంటి సాధారణ కుటుంబీకుల సౌకర్యార్థమై ఒక విశాలహృదయుడు కట్టించిన యిరుకు కొంపలో

పొదుపు విషయంలో అత్యంత శ్రద్ధాసక్తులుగల మా యింటి యజమాని, అంగుళంనేల వ్యర్థం కానివ్వకుండా వున్న ఆ కొద్దిపాటి స్థలంలోనే పన్నెండు కుటుంబాలు వుండటానికి వసతి ఏర్పాటు చేశాడు.

ప్రతి భాగానికీ రెండేసి గదులు. వంటా వార్పుల కొక గది. మిగతా అన్నింటికీ మిగిలిన గది వరండాలు, వాకిళ్ళను గురించిన ప్రసక్తే లేదసలు.

పొద్దున్నే లేచి వాకిలూడ్చి, కళ్ళాపి జల్లి ముగ్గులు పెట్టటం కూడా ఒక పెద్ద సమస్యగా కొందరు యిల్లాళ్ళు భావిస్తే భావించవచ్చేమోగాని, తన కా అదృష్టం లేనందుకు రోజూ ఒక్కసారైనా బాధ వెలిపుచ్చుతుంటుంది మా ఆవిడ

పన్నెండు కుటుంబాలకే ఉమ్మడిగా ఒకే ఒక్క ఉప్పునీళ్ళ నుయ్యి!

మిగతా సౌకర్యాలుగూడా ఆసక్తికరంగానే వుంటాయిగాని యిక్కడ వాటికంత ప్రాముఖ్యత లేదు.

పిశాల భారత దేశంలో అనేక మతాల వాళ్ళు భాషలవాళ్ళు ఒకే జాతిగా పరిగణింపబడుతున్నట్టే మేమంతాకూడా ఒకే నూతి నీళ్ళమీద ఆధారపడ్డాం. ఐతే, మా కర్మం కాలిపోయి ఆ నూతినీళ్ళు ఎందుకూ వుపయోగపడవు. పొరపాటున ఒక్క చుక్క నాలికమీద పడినట్టాయెనా వెంటనే పిడచ కట్టుకుపోతుంది నాలిక. అజాగ్రత్తవల్ల ఎప్పుడేనా ఏదేనా పాత్రలో ఆ నీళ్ళు నిలవ వుండటం జరిగిందా యింక ఆ పాత్ర రంగు గుర్తుపట్టలేకదు. అందుచేతే ఆ క్వార్టర్సులో వుండే వాళ్ళెవ్వరికీ చేదల అవసరం లేకపోయింది. ఏనాడో యింటి యజమాని కొని పడేసిన చేదమాత్రం అక్కడ పడి వుంటుంది.

ఆ పవిత్ర కూప జలంతో మొహాలు కడుక్కోలేం స్నానాలు చెయ్యలేం. ఆడవాళ్ళు అంట్లు కడగరు. వంటాచెయ్యరు

మరి ఆ నూతి నీరు ఎలా వినియోగపడుతుందీ అంటె మాత్రం సమాధానం చెప్పలేం. అత్యవసర పరిస్థితిలో, గత్యంతరం లేనప్పుడు—'కడుపు కాలితే గుర్రం ఎండు గడ్డి తింటుం'దనే సామెత ప్రకారం ఆ నీటిని వుపయోగిస్తుంటాం.


ఎలక్షన్లు జరిగినప్పుడు చూపించినంత శ్రద్ధా, వుత్సాహం ప్రజా సౌకర్యాలు కల్పించటంలో చూపించలేకపోతున్నారు మునసిపాలిటీవాళ్ళు

అందరికీ అవసరమైన మంచినీళ్ళకే కరువొచ్చింది.

ఏడాది పొడుగునా గడవటం కొక ఎత్తు, వేసవి కాలం గడవటం కొక ఎత్తు

దేశ వ్యాప్తంగా యింత జల సంపదవుండీ ఏళ్ళకాలం మంచి నీళ్ళు కొనుక్కోక తప్పటం లేదు!

కావిడికి నెలకి రెండు రూపాయలు. మోసేవాడి



దీర్ఘరోగులకు
ఉత్తమ వైద్యము
హస్తప్రయోగం. అవయవము చిన్నదగుట అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము నపుంసకత్వము. ఉబ్బసము (దమ్ము), బోదకాళ్ళు, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు. కడుపునొప్పి, చెవుడు — పోస్టుద్వారా చికిత్స చేయబడును
శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ పి. కుమారస్వామి దేవర
టి. బి. రోడ్ - తెనాలి.
ఫోన్ నెంబరు 551
బ్రాంచి: 9-డి. శివాజీ స్ట్రీట్, మద్రాసు-17

కది తక్కువ కూలే కావచ్చు. వచ్చిన జీతం యింటద్దెకి, పొయిమీదికి, పొయికిందికి చాలక నానా అవస్థపడుతున్న నా లాంటి దౌర్భాగ్యుడికి కది భరించరాని ఖర్చే. పైగా ఒకటి రెండు కావుళ్ళు పడిపోతాయా! ఉహూఁ. డబ్బుకు జడిసి బొటాబొటిగా పోయించుకుంటూ తృప్తిగా స్నానం చెయ్యటానికే మొహంవాచిపోయాం పోనీన్యాయంగా మోసి తెచ్చుకుందామంటే ఆడవాళ్ళకే కాకుండా మగాళ్ళక్కూడా అందుబాటులోలేవు నిండె నిండుగా నీళ్ళతో స్నానం చెయ్యటంగూడా ఒక మహాదృష్టంగా భావిస్తుటాం మేం. వేసవికాలం మండుటెండలోపడి చెమటలు కక్కుకొంటూ యింటికి వచ్చినా, వూపిరే సలపని యింట్లోనుంచి బైటికి వెళ్ళొచ్చినా రెండుచేతుల నీళ్ళతో ముఖం కడుక్కునే అవకాశం లేదుకదా! దండెంమీది తుండుగుడ్డా తీసుకొని ధారాప్రవాహంగా కారుతున్న స్వేదజలాన్ని తుడుచుకొంటూ, జిడ్డు ఓడుస్తూ, ఎవరి వొంటినిచూసి వాళ్ళే అసహ్యించుకొనేంత దుస్థితిలో బ్రతుకుతున్నాం మేం.

డబ్బు ఎక్కువగా ఖర్చుపెట్టే అలవాటూ అవకాశం లేక సాధ్యమైనంత తక్కువ ఖర్చులోనే నీళ్ళు పోయించుకొని, ఎలాగో కాలం గడుపుకొస్తున్నాం. తృప్తిగా స్నానం చెయ్యటానికి లేకపోయినా, వండుకోటానికీ, దాహమేసినప్పుడు నోరు తడుపుకోటానికైనా వుండాలికదా మంచి నీళ్ళు!

మాకు మంచి నీళ్ళుపోసే అతని పేరు బంగారయ్య.

అక్కడున్న పన్నెండు కుటుంబాలకీ, అచుట్టుపట్ల మరికొన్ని యిళ్ళల్లోనూ అతనే నీళ్ళు పోస్తుంటాడు.

పండిన తలా మీసం, తొడలపైవరకూ ఎగ్గట్టిన పంచా, నల్లగా పొడుగా వుంటాడు బంగారయ్య. ఒంటి మీద చొక్కావుండదు తలకి గుడ్డ చుట్టుకొని భుజం మీద బరువు కావిడి మోస్తున్నప్పుడు కావిడి బద్దలాగా వంగిపోయి, గాలిలో వూగిపోతుంటాడు. పరిశీలనగా చూస్తే మరోసారి పడిపోతాడేమో అనిగూడా అనిపిస్తుంటుంది కాస్త అటూయిటుగా అరవై వుంటుందతని వయసు.

ప్రొద్దుట్నుంచి సాయంత్రం దాకా కావిడి మోస్తూనే వుంటాడు బంగారయ్య. మంచి ఎండ కాసే వేళప్పుడు బరువు కావిడితో అతను నడుస్తుంటే చొక్కా లేని అతని శరీరంనుంచి ధారలు కట్టి చెమట ప్రవహిస్తుంటుంది. అతని శ్రమకి తగిన ప్రతిఫలం మేం ముట్టచెప్పకపోయినా అక్కడికే ఎంతో తృప్తిపడుతుంటాడు బంగారయ్య. అతని పరిస్థితి చూసి వొక్కొసారి జాలిపడుతుంటాన్నేను.

అంగట్లో అన్ని వస్తువుల రేట్లూ గంటకొకలా మారిపోతుంటాయ్. బంగారయ్య మోసే నీళ్ళరేటు మాత్రం నాలుగేళ్ళ నుంచీ అలాగే వుంది. అవసరమైతే, మొయ్యగలిగితే మరోరెండు కావుళ్ళు ఎక్కువపోసి మరో నాలుగు రూపాయలు అదనంగా సంపాదిస్తాడు.

అకాలం తకాలం అనకుండా ఆరు దటువల్లోనూ బంగారయ్య వచ్చి తలుపు తట్టేదాకా లేచే అలవాటు లేదు మాకు ఎప్పుడైనా ముఖ్యమైన పనుంటే తప్ప.

కాస్త వయసుమళ్ళి, నలుగురు పిల్లా జెల్లాగల స్త్రీలంతా బంగారయ్య దృష్టిలో 'అమ్మగార్లు'. అదే కోవకు చెందిన పురుషులంతా 'అయ్యగార్లు'. వయసులో వుండి, కొత్తగా సంసారం సాగిస్తున్న సతీపతులైతే 'అమ్మాయిగారూ' 'అబ్బాయిగారూ' అని పిలుస్తాడు. చిన్నపిల్లల సంగతి సరేసరి.

పెద్దవాళ్ళంతా అతన్ని 'బంగారయ్యా' అంటే, చిన్నపిల్లలంతా 'మంచినీళ్ళతాత' అంటారు.

ఆబాలగోపాలం ఆ వీధిలో అందరూ అతన్నెరుగుదురు.

'అమ్మగారూ మంచినీళ్ళు' అన్న బంగారయ్య కేక వినిపించేటప్పటికి 'తెల్లవారింది గావును' అనుకొని వెంటనే తలుపులు తెరుస్తారు పిల్లల తల్లులు.

'అమ్మాయిగారూ మంచినీళ్ళు' అని బంగారయ్య తలుపులు తట్టేటప్పటికి అప్పుడే తెల్లారిపోయిందా!' అని ఆశ్చర్యపోతూ పతిదేవుని బాహుబంధనాల నుండి విడిపించుకొంటూ, బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటారు నూతనగృహిణులు.

కోడి కూత, అలారం మోత కంటే మంచి నీళ్ళ తాతంటేనే ఎక్కువ నమ్మకం మాకు.

ఏదేనా కారణంచేత ఒకవేళ ఎప్పుడన్నా కాస్త ముందుగా మెలుకువ వొచ్చినా, మళ్ళీ కళ్ళు మూసుకు పడుకొని, మంచినీళ్ళ తాత పిలుపు కోసం ఎదురుచూడ్డం వో అలవాటు మాకు

ముందుగా అమ్మగార్లందరూ ఐపోయిన తర్వాత, అమ్మాయి గార్లను లేపటం రివాజుగా పెట్టుకున్నాడు బంగారయ్య.

* * *

ఆ రోజున అకస్మాత్తుగా మెలుకువ వచ్చింది నాకు. బైట బంగారయ్య పిలుపుగాని, అలికిడిగానీ వినిపించలేదు బహుశా యింకా అతనొచ్చే వేళ కాలేదేమో అనుకున్నా. మా అర్ధాంగి కూడా లేవలేదింకా. నిద్రలోకూడా నాలో తనకు దక్కవలసిన అర్ధభాగాన్ని ఆక్రమించేసుకోటానికి ప్రయత్నిస్తూ, తెల్లారకట్ల నిద్రలో పొందవలసిన ఆనందాన్ని అనుభవించేస్తోంది. అప్పుడప్పుడు ఆగిపోయే అలవాటున్న నా గడియారం కంటే, బంగారయ్యమీదే ఎక్కువ నమ్మకం వున్న నాకు లేచి టైం చూడాలన్న ఆలోచనే రాలేదసలు.

కాస్సేపు కళ్ళు మూసుకొని అలాగే పడుకున్నాను. ఒక పావుగంట గడిచి వుంటుంది. బంగారయ్య పిలుపు వినరాలేదు. నా కాశ్చర్యమేసింది. మా ఆవిడకూడా కళ్ళుతెరచి "బంగారయ్య రాలేదా యింకా?" అంది. "ఊఁహూఁ" అన్నాను జవాబుగా.

మరో పావుగంట గడిచిపోయింది. ఇంకా రాలేదు బంగారయ్య. ఎంత ప్రయత్నించినా నాకు కళ్ళు మూతలు పడలేదు. మళ్ళీ నిద్రపోవాలనే వుద్దేశం లేకపోయినా, కనీసం కళ్ళుమూసుకొని పడుకోవాలని ప్రయత్నించినా సాధ్యం కాకపోయింది ఎలాగో యింకో అరగంట గడిచిపోయింది. ఎంచేతో 'తెల్లారిపోయింది'. అన్న అనుమానం నాక్కలిగింది. కాని, బంగారయ్య "పంక్చువాలిటీ" మీద గాఢవిశ్వాసం వున్న నా మనస్సు అది అంగీకరించలేదు. ఈ లోగా మా ఆవిడ "బంగారయ్య యింకా రాలేదా?" అని వొకసారీ, "ఇంకా రాకపోవట మేమిటూ?" అని మరోసారి ఆశ్చర్యపోతూనూ అడగటం జరిగిపోయింది.

వేరే పడకగది సౌకర్యం లేక పోవటంచేత వున్న వొక్కకిటికీని మూసేసి వుంచటం వల్ల బైట వెలుగొచ్చిందీ లేందీ చూసే అవకాశం లేకపోయింది,

మొత్తానికి బంగారయ్య రాకమీదే నమ్మకం పెట్టుకొని, నాక్కలిగిన అనుమానాన్ని పక్కకు నెట్టి, అతని రాక కోసమే ఎదురుచూస్తూ మరి కాస్సేపు గడిపేశాను.

బంగారయ్య రాలేదు.

బైట చిన్న పిల్లల కేకలు, ఏడ్పులు, పెద్దవాళ్ళ కంఠస్వరాలు మొదట వినిపించినయ్ తర్వాత క్రమంగా పెద్దవాళ్ళ కంఠస్వరాల స్థాయి పెరిగి, పెద్ద గోలలా తయారైంది. క్షణక్షణానికి ఆ కలకలం మరీ అధికం కావటంతో యింక తప్పనిసరై అయిష్టంగానే లేచి తలుపు తెరిచాను. నాతో పాటు మా ఆవిడకూడా లేచింది. బైటికిరాకుండా గదిలోనే గుమ్మం దగ్గరగా నిలబడి బైటికి తొంగి చూద్దునుగదా—నా గుండె దడదడలాడింది.

తెల్లగా తెల్లారిపోయింది!

ఇటు పక్క, అటు పక్క, ముందువేపు-అన్ని భాగాలవాళ్ళూ తలుపులు తెరుచుక్కూచున్నారు. ఎక్కువమంది గుమ్మాల్లోనే కూచున్నారు. కొంతమంది మగాళ్ళు యిటూ అటూ పిచ్చెత్తిపోయినట్టు తెగ తిరిగెయ్యసాగారు.

నాకేమి అర్థంకాలేదు. మనసేదో కీడు శంకించసాగింది.

నేను తలుపు తెరవటం, బైటకి తొంగి చూట్టం గమనించి, 'అమ్మాయ్!' అంటూ కేక వేసింది. మా కుడిపక్క వాటాలో వుంటున్న పరంధామయ్యగారి భార్య. దగ్గర దగ్గర నలభై వుంటుంది వయసు.

ఆవిడ పిలిచింది తననే అని తెలుసుకున్న మా ఆవిడ నన్ను రెక్కపట్టి వెనక్కులాగి, తనుముందుకొచ్చి నిలబడి "ఏమిటి పిన్నిగారూ? అంది అలవాటైన వరసలో.

పిన్నిగారు మొదలెట్టారు, 'చూశావా అమ్మాయ్! ఆ బంగారయ్య యింకా రాలేదివ్వాళ. ఈ గుంట వెధవలిద్దరూ దెబ్బలాడుకొని బిందెడు నీళ్ళూ రాత్రే వొలకబోసేశారు. ఈ పిల్లాడు తెల్లారకముందే లేచి మొదలెట్టాడు, 'మంచినీళ్ళు మంచినీళ్ళు' అని వొకటేగోల. నా ప్రాణం తీసేస్తున్నాడు ... మీ యింట్లో ఏమన్నా మంచినీళ్ళు మిగిలుంటే ఒక్క గ్లాసుడియ్యి తల్లీ నీకు పుణ్యంవుంటుంది." అంది ఖాళీగ్లాసుపట్టుకొని మంచినీళ్ళకోసం అల్లరిచేస్తున్న ఐదారేళ్ళ కుర్రాణ్ణి ముందుకునెడ్తూ.

గబగబా లోపలికెళ్ళి గ్లాసునిండా నీళ్ళు తెచ్చి

[మిగతా 41 వ పేజీలో]

# నీళ్ళుపోసేవాడు

[16 వ పేజీ తరువాయి]

చ్చింది మా ఆవిడ.

అప్పుడే నూతివేపునుంచి తాడుముక్క ఒకటి చేత్తోపుచ్చుకొని ధుమధుమలాడ్తూ వొచ్చిన మా ఎదురింటి పక్కవాటాలో వుంటున్న పురుషోత్తం రావ్ యిదంతా చూశాడు.

"చూశారా బావగారూ." అన్నాడు నన్నుద్దేశించి.

నేను చూశానతని వంక.

"ఆ బంగారయ్యగాడు యింతవరకూ రాలేదు. తెల్లారి ఎంతసేపైంది? ఇంట్లో చుక్క నీళ్ళు లేవు. పోనీ ఆ వుప్పునీళ్ళే వొక చెంబుడు ముంచుకుందామని వెళ్తే సమయం కనిపెట్టి తాడు పుటుక్కున తెగిపోయి చేద కాస్త నూతిలో పడిపోయింది. ఆ ముసలి ముండాకొడుకు రాలేదని మన అవసరాలాగుతాయా? అయ్యవారు రాలేదని అమావాస్య ఆగుతుందా ...మీ యింట్లో మిగిలినట్టున్నాయ్ వొక్క చెంబుడు నీళ్ళిప్పించండి" అన్నాడు సిగ్గుపడకుండా.

అతని అవసరం అర్థం చేసుకున్నాన్నేను. అంతకు ముందే రడీగా కిటికీ గోడమీద పెట్టిన చెంబు చేతిలోకి తీసుకున్నాడు పురుషోత్తంరావ్. మా ఆవిడ అందించిన చెంబుడు నీళ్ళు అతని దొడ్డి చెంబులో పోశాను. క్షణం నిలవకుండా పెద్ద పెద్ద అంగలేసుకుంటూ దొడ్డివేపు పరిగెత్తాడు పురుషోత్తంరావ్

ఎంత ప్రయత్నించినా నవ్వాగలేదు నాకు. పక్కన నవ్వేని మా ఆవిడవంక చూశాను. ఆమెకావిషయం అర్థమైందో లేదో అని. ఆవిడేం తెలివి తక్కువదా యేం - పురుషోత్తంరావ్ చేసిన హడావిడి విషయంలో నాకంటె తనేముందు నవ్వేసి మరో దృశ్యం కూడా గమనించసాగింది. తన ముఖంలోకి చూస్తున్న నన్ను ముందుకు చూడమన్నట్టు కళ్ళతోనే సైగ చేసింది. చూశాను.

ముందువరసలో మా గుమ్మానికి తిన్నగావున్న భాగంలో వుంటున్న సీతారామయ్యగారూ వాళ్ళావిడా ఒకే చెంబును చెరోపక్కా పట్టుకొని హోరాహోరీ పట్టుపట్టి బలప్రదర్శనం చేస్తున్నారు. ఎవరికివారే ఆ చెంబును తమ స్వాధీనం చేసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్నట్టున్నారు. కొద్దిసేపు అలాగే జరిగిపోయింది. చివరికి యిద్దరి ప్రయత్నాలూ విఫలమై చెంబుకాస్తా కింద పడిపోయి, అందులోని నీళ్ళు నేలపాలైపోయినయ్.

సీతారామయ్యగారు చాలా బాధపడిపోయారు. తన విచారాన్ని వ్యక్తంచేస్తూ మాకు వినిపించేంత గట్టిగా "చొచ్చొచ్చొచ్చొ" అని నోరు చప్పరించేశారు. "చెంబుడు నీళ్ళూ అనవసరంగా నేలపాలైపోయెనే! అని దీర్ఘంగా నిట్టూర్చారు.

వెంటనే ఆయన భార్య అందుకుంది - 'ఒకటి మాత్రం యింతకన్న విచారకం చేశారు గనకనా నిన్న రాత్రి ఖర్చవగా తెల్లారేటికి మిగిలినవి రెండు చెంబుల నీళ్ళు పొద్దున్నే అలవాటు తప్పదన్నాడు. ఒక చెంబుడు దొడ్డికి పట్టుకుపోయారు, ఆ మిగిలిన వొక్క చెంబుడైనా పిల్లలు మంచి నీళ్ళంటారు వుంచమంటే మీకు ముఖం కడుక్కోటమే ముఖ్యమైపోయింది!"

'కాస్తాలస్యమైందిగాని, బంగారయ్యొచ్చేస్తాడు గదె యిప్పుడు' నీళ్ళ నమిలేశాడు సీతారామయ్యగారు.

'వాడి శ్రాద్ధం పెట్టినప్పు డొస్తాడేంది బంగారయ్య. ఈలోగా యిక్కడేం పిండివంటలు పాడైపోతున్నాయని మీరింత కంగారుపడిపోవటం? పొద్దున్నే నిద్దర్లు లేచేవేళ, జ్ఞానం తెలీని పసిపిల్లలు. వాళ్ళకంటే అధ్వాన్నమైపోయారు మీరు! బంగారయ్య నీళ్ళు పోసింతర్వాతే కడుక్కోవచ్చుగా మీ ముఖం?"

"తీరా పండుంపుల్ల నోట్లో పెట్టేశాను..."

"బతేమాత్రం మునిగిపోయిందేముంది. తీసేసి తర్వాత తోముకోవచ్చుకదా?"

'ఇప్పుడుమాత్రం చేస్తున్నదేమిటి! అనేసి నేలపాలైపోయిన నీళ్ళవంకా, ఒకసారి నోట్లో పెట్టి బైటికితీసిన పండుంపుల్లవంకా బాధగా మార్చి మార్చి చూస్తూ దుఃఖాన్ని దిగమింగుకోసాగారు సీతారామయ్యగారు.

ఆయన పరిస్థితిచూసి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు నాకు. సాలోచనగా మా ఆవిడ ముఖంలోకి చూశాను. ఆవిడ ముఖంలోనూ యిదమిత్థంగా ఏ భావమూ వ్యక్తం కాలేదు.

ఈలోగా మరోవిశేషం మమ్మల్ని ఆకర్షించింది. ఎదుటివరసలో అటువేపుమూలగా వున్న భాగంలో వుంటున్న రిటైర్డు ఎలిమెంటరీ స్కూల్ టీచర్ నారాయణమూర్తిగారు రెండువరసలకు మధ్యవున్న కొద్దిపాటి ఖాళీలోనూ యిట్నుంచి అటూ. అట్నుంచి యిటూ పచార్లు చెయ్యసాగారు. ఒకచేత్తో గట్టిగా కణతలు నొక్కుకొంటూ, రెండోచెయ్యి నడుంమీద అదిమిపట్టి బాధగా నిట్టూరుస్తూ. భారంగా అడుగువేస్తున్నారు.

ఆయన మా గుమ్మానికి తిన్నగారాగానే "ఏమిటి నారాయణమూర్తిగారూ?" అన్నాను పలకరిస్తున్నట్టుగా.

టక్కున ఆగిపోయాడాయన. నడుమూ, కణతలూ చేతులు మార్చి మార్చి నొక్కుకుంటూ "ఏముంది నాయనా. ఏ వేళకి పడాల్సింది ఆ వేళకి పడకపోతే బండి నడవదు. అన్నాడు బాగా బాధపడిపోతూ.

ఆయన భావమేమిటో నాకు సరిగా అర్థం కాలేదు.

మళ్ళీ ఆయనే అన్నాడు. "కొన్ని సంవత్సరాలు. రోజులూ. వారాలూకాదు-సంవత్సరాలనుంచీ అలవాటుపడ్డ ప్రాణం. ఒక్క గంట లేటైతే చాలు తలనొప్పి నడుంనొప్పి వొహటేమిటి వొళ్ళంతా నొప్పి. కాఫీ తాగకపోతే ప్రాణమే పోతుందేమో అన్నంత బాధ పెట్టేస్తుంది ఏం చేస్తాం? కాఫీ తయారవ్వాలంటే నీళ్ళు కావాలి. ఇంట్లో చుక్క లేదు. బంగారయ్య రాలేదు. ఎప్పుడూ ఇంత లేటు లేదు. ఇవ్వాళ్ళేం పొయ్యేకాలమొచ్చిందో వాడికి! వాడొచ్చేంతవరకూ ఈ ప్రాణం నిలుస్తుందో లేదో! రామా, పరంధామా!...నరకం. ప్రత్యక్ష

# "ఆవేదన"

-గవ్వా కన్నారావ్

జవరాలి నులివెచ్చని కౌగిలికై ఆత్రంగా
చేతులుచాచిన నాకు
రాబందుల సంఘం ఇనుపగోడ అడ్డుకట్టింది.
జవరాలి జిలుగుపైట నీడలో ఒదిగిపోవాలని
కలలుకన్న నన్ను
కాలపు మిన్నాగు పొంచిపొంచి కాటేసింది
ముద్దొచ్చిన జవరాలిజడగులాబిని ముద్దాడబోతే
దాగిన గులాబీముల్లు కసుక్కున గాయంచేసింది
కనీసం కలలోనైనా కలుద్దామంటే
వీధిలోని ఊరకుక్క అరుపుతో కల చెదిరిపోయింది
క్రూరసంఘపు ఇనుపగోళ్ళల్లో చిక్కుకొన్న
దగాపడ్డ తమ్ముడ్ని నేను.
నా ఆవేదనకు అంతంలేదు. లేదు! లేదు!!!

నరకం ఎగవాడికైనా ఈబాధవొద్దు పరమేశ్వరా."

మాటలుకూడా సరిగా వుచ్చరించలేకపోతున్నాడాయన. తిన్నగా నిలబడలేక మెలికలు తిరిగిపోతున్నాడు. ఉధృతమైన కడుపునొప్పి వొచ్చినవాడు పడే బాధ అనుభవిస్తున్నాడు.

పెద్ద ముండావాడు పొద్దున్నే అంత బాధకి గురికావటం చూచి నా మనసంతా జాలితో నిండిపోయింది 'అయ్యో పాపం' అనుకున్నాను మనసులోనే అదేమాట స్త్రీ కావటంచేత పైకే అనేసింది మా ఆవిడ.

ఏం చేస్తాం తల్లీ—భార్య అలవాటు చేసుకున్న తర్వాత అనుభవించక తప్పుతుందా?..." అని యింకా ఏదో చెప్పబోతున్నారు నారాయణమూర్తిగారు ఇంతట్లోకి బైటివేపు నుంచి బదారేళ్ళ వయసు గల యిద్దరు కుర్రాళ్ళు తిట్టుకొంటూ ఒకళ్ళనొకళ్ళు కొట్టుకోటానికి ప్రయత్నిస్తూ యిటువేపు రాసాగారు. వయసులో యిద్దరి మధ్యా ఒకటి — ఒకటిన్నర సంవత్సరాలు తేడా వున్న ఆకారాలు మాత్రం చూడ ముచ్చటగా, అప్పుడే మురిగ్గుంటలోంచి లేచివచ్చిన వరాహమూర్తుల్లా వున్నాయ్ వాళ్ళిద్దరూ ఎదుటి వరసలో అట్నుంచి మూడో భాగంలో వుంటున్న కృష్ణమూర్తిగారి సుపుత్రులు.

కాస్త పక్కకు తొలిగి పిల్లలిద్దరికీ దారిచ్చి వీధివేపు నడవ సాగారు నారాయణమూర్తిగారు.

పిల్లలిద్దరూ యింటి ముందుకు చేరి నువ్వే నన్ను తోశావంటె "నువ్వే నన్ను తోశావను కొంటూ బ్రహ్మాండమైన ముష్టి యుద్ధం ప్రారంభించారు.

అప్పుడే యింట్లోంచి బైటికి వొచ్చిన కృష్ణమూర్తి భార్య ఆ దృశ్యంచూసి క్షణం నివ్వెరపోయింది

ఆ క్వార్టర్సులో ఆవిడకొక్కర్తే గయ్యాళి' అనే పేరుంది ఇంకేముంది. సాక్షాత్తు వరాహరూపాల్లా వున్న పుత్రరత్నాల్ని చూసి అష్టోత్తరి అందుకుంది' ఓరి సచ్చినోళ్ళారా. పొద్దున్నే మీకేం పోయేకాల మొచ్చిందిరా? తెల్లారిపాటికి లేచి బంగారంలాంటి వొంటినిండా బురదరాసుకొచ్చారు ఏ మురిగ్గుంటల్లో మురిగివొచ్చార్రా సిగ్గుమాలిన యదవల్లారా? ఉండండి. మీ తాట వొలిచేస్తాను." అంటూ ఆయుధం కోసం వెతుక్కో సాగింది.

అంతవరకూ హోరా హోరి యుద్ధం చేసిన కుర్రాళ్ళిదరూ రక్కున ఆగిపోయారు. ఉగ్రకాళి రూపం దాల్చి కళ్ళెర్రచేసిన కన్న తల్లిని చూసి గడగడ వొణికి పోయారు,

"ఈడే నన్ను తోసేసాడమ్మా గుంటలోకి." అన్నాడు అందులో చిన్న కుర్రాడు.

"కాదమ్మా - ఆడే నన్ను తోసేశాడు" అన్నాడు పెద్ద కుర్రాడు.

"ఉండండుండండి. కంగారు పడకండి. ఇదరి పెళ్ళి చేస్తాను." అంటూ చేతికందిన వెదురు ముక్క కాలితొ తొక్కి బద్దలు చెయ్యటానికి ప్రయత్నించ సాగిందావిడ.

'ఇంకెప్పుడూ అక్కడికి వెళ్ళమమ్మా. సెప్ప కోసెయ్యమ్మా." అన్నాడు వీలుచూసి నెమ్మదిగా పెద్దకుర్రాడు.

ఎంతకీ వెదురుకర్ర మాట వినకపోయేటప్పటికి ఆవిడకోపం తారస్థాయి నందుకుంది. పళ్ళు పట పట కొరుకుతూ - "నీళ్ళుపొయ్యటం కాదురా. ఇద్దర్నీ నూతిలో ముంచేస్తా." అంది

పిల్లలిద్దరూ ముఖముఖాలు చూసుకున్నారు అయోమయంగా.

వెదురుకర్ర విషయంలో తనప్రయత్నం అంతా విఫలమైపోవటంతో ఆవిడ మరీ భగభగ లాడిపోయింది

'మిమ్మల్నే" అంది తీవ్రస్థాయిలో లోపలున్న భర్త నుద్దేశించి.

వెంటనే లుంగీపంచె పైకెగ్గట్టుకొంటూ బైట కొచ్చాడు కృష్ణమూర్తి.

"మీ కొడుకు లిద్దరూ ఎంత నిర్వాకం చేసుకొచ్చారో చూశారా?" అంది కోపంతో మండిపోతూ

అందులో అతని తప్పేముందో నా కర్థంకాలేదు

పిల్లలవంక చూశాడు కృష్ణమూర్తి. పాపం దృష్టి చెదిరి వుంటుంది. అవతారాలు మార్చిన పిల్లలవంక 'వాళ్ళు తన కొడుకులేనా' అన్నంత ఆశ్చర్యంగా చూశాడు. ఈ విషయంలోమట్టుకు భార్య కోపం సహేతుకమే అనిపించి వుంటుందతనికి కాని ఎవర్నేమంటాడు?

పిల్ల లిద్దరూ చిన్నవాళ్ళు. ఇది మంచి, యిది చెడ్డ, యిది చెయ్యొచ్చు, యిది చెయ్యగూడదు అనే విచక్షణ వాళ్ళకుండదు. ఆ జ్ఞానమే వుంటె యిలాంటి పనెందుకు చేస్తారు? ఆ పరిస్థితిలో వాళ్ళని దండించటం పశుప్రాయమే అవుతుంది

విశ్వేష్టుడై పిల్లలవంక చూస్తున్న కృష్ణమూర్తివేపు కుతూహలంగా చూడసాగాన్నేను ఏం చేస్తాడో అని. అతని భార్యకి గయ్యాళి' అన్న బిరుదు ప్రదానం చేసిన అక్కడి ప్రజానీకమే, అతనికీ ఒక యోగ్యతా పత్రాన్నిచ్చింది 'మెతక మనిషి' అని. కృష్ణమూర్తి మెతకవాడన్నమాట వాస్తవమేగాని, అవివేకిమాత్రం కాదు.

"సరే చేసేదేముందింక. "నడవండి నూతి దగ్గిరికి. అనేసి లోపలి కెళ్ళాడు కృష్ణమూర్తి

పిల్లలిద్దరూ భయపడ్తూనే తల్లి వంక చూశారు.

తనప్రమేయంలేకుండానే పరిష్కారమైపోతున్న ఆ విషయంలో యింకా సిద్ధాంత రాద్ధాంతాలు చెయ్యటం ఆవిడకి సబబుగా కనిపించి వుండదు మాట్లాడకండా లోపలికి వెళ్ళిపోయింది.

కృష్ణమూర్తి పైమీద తుండు వేసుకొచ్చి "పదండి అన్నాడు పిల్లల్నుద్దేశించి

పిల్లలు రెండడుగులు వేశారు. ఇంతట్లోకి తుండుగుడ్డ మొలకిచుట్టుకొని భజగోవిందగారొచ్చారక్కడికి

నాయనా కృష్ణమూర్తీ!" అన్నారు ఆప్యాయంగా.

"ఏం బాబాయ్" అన్నాడు కృష్ణమూర్తి.

"సూర్యోదయం ఎప్పుడో అయిపోయింది. బంగారయ్య యింకా రాలేదు. నాస్నానం, అనుష్ఠానం అన్నీ అలాగే వుండిపోయినయ్, అంతకంతకూ వేళ మించిపోతోందిగాని, బంగారయ్య వొచ్చే సూచన్లు కనిపించటంలేదు..." ఇంకా ఏమిటో ఆదే ధోరణిలో చెప్పుకుపోతున్నారు భజగోవిందంగారు.

అక్కడ వుంటున్న వారందరిలో ఒక్క భజగోవిందంగారే ఎన్నికష్టాలకైనాసరే వోర్చి, తను నమ్మిన పద్ధతిలో జీవితం నడిపించుకొస్తున్నారు. ఆయన గొప్ప నిష్టాగరిష్టుడు. చీకటితో లేస్తాడు. స్నానం, జపం, సూర్య నమస్కారాలు, సుందరకాండ పారాయణ.. వొకటేమిటి తొమ్మిది గంట లయ్యేంతవరకూ ఏదో వొకటి చేస్తూనె వుంటాడు. విసుగూ విరామంలేదు. దైవభక్తి, బాదస్తం, సమపాళ్ళల్లో వున్న పూర్వాచారపరాయణుడాయన. ఒక పూట భోజనమైనా మానేస్తాడుగాని, ఆచార వ్యవహారాల్లో మాత్రం లోపం రానీడు.

'మంచినీళ్ళకి బలే ఎద్దడొచ్చిందే బాబాయ్!" అన్నాడు కృష్ణమూర్తి పిల్లల వొంటిని పట్టివున్న మట్టివంక దీనంగా చూస్తూ

పరిస్థితి గమనించి, దీర్ఘంగా నిట్టూర్చాడు భజగోవిందంగారు.

మా యింటి దగ్గర రెండు చెంబులు వున్నాయ్ మిమ్మల్నో రెండు చెంబులు అడుగుదామని వొచ్చా

'రెండు చెంబులుకాదు. రెండు బిందెలైనా చాలవిప్పుడు మీ పిల్లల వొంటి మట్టి కడుగటానికి. ఇంట్లో రెండు చుక్కలుకూడా లేవు'

"సరే కానియ్. ఇది పరీక్షా సమయం గావును. అప్పుడప్పుడు భగవంతుడు భక్తుల్ని పరీక్షిస్తుంటాడు. ఏం చేస్తాం-యిదీ వొక రకం పరీక్షే అనుకొని ఆ పుష్పాలు రెండు చేదలు నెత్తిమీద దిమ్మరించుకుంటాను. చాదుందా మీ యింటో?"

'లేదు బాబాయ్ నూతి దగ్గిరుంటుంది చేద"

"సరిసరి చూస్తానుండు హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే భజ గోవిందం భజ గోవిందం గోవిందం భజ మూఢమతే..." అనుకొంటూ నూతివేపు నడిచి వెళ్ళాడు భజ గోవిందంగారు.

కృష్ణమూర్తి గూడా పిల్లల్తో సహా అటువేపు వెళ్ళాడు

పురుషోత్తంరావ్ చేతిలో తాడుతెగి, యింతకు ముందే ఆ చాద నూతిలో పడిపోయిన సంగతి వీళ్ళిద్దరికీ యింకా తెలీదు పాపం

చూస్తున్న కొలదీ నాకు మతిపోసాగింది ప్రతి యింటి ముందూ యిలాంటిదే ఏదోవొక గొడవ జరుగుతూనే వుంది. ప్రతి సన్నివేశమూ చూట్టానికి చిన్నదిగానూ, నవ్వులాటగానూ కనిపించొచ్చు కాని వాటి వెనక నున్న మంచినీటి అవశ్యకత మాత్రం స్వల్పమైనది కాదు.

మనుషులు, మృగాలు, చెట్లు పుట్టలు— వొకటేమిటి చరాచరమైన యావజ్జీవ కోటికీ గాలి నీరును మించిన ముఖ్యావసరాలింకేం వుంటాయ్? బ్రతకాలంటె గాలి కావాలి. అలాగే నీరున్నూ— అని అనేకవిధాల ఆలోచించుకొంటూ దంతధావనం మొదలైన అత్యవసర కార్యక్రమాలు కొన్ని ముగించుకున్నాను

టైముచూస్తే ఎనిమిదిన్నరైంది.

ఇంకా నేను స్నానం చెయ్యలేదు.

కాఫీగిన్నె పొయ్యిమీది కెక్కలేదు.

ఉన్న కాసిన నీళ్ళు పైపై అవసరాలకి వాడెయ్యటంతో మా యింట్లో కూడా నీళ్ళు నిండుకున్నయ్.

కాఫీకావాలి. వంటకావాలి. భోజనంచేసి ఆఫీసుకెళ్ళాలి ఇవన్నీ టైములోపలే అవుతాయా అన్న ఆలోచనకంటే ముందు ప్రయత్నించటానికి కావాల్సిన నీటిసమస్యే ప్రధానమై కూచుంది.

"బంగారయ్యొస్తాడంటారా యివ్వాళ?" మా ఆవిడ వూసుగాని ప్రశ్న

వస్తాడో రాడో - నేనెలా చెప్పేది? భవిష్యత్తును చెప్పగల దివ్యశక్తీ, బంగారయ్య ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోగల దివ్యదృష్టీ నా కెక్కడున్నాయ్.

"కాస్సేపు చూద్దాం." అన్నాను మా ఆవిడ ప్రశ్నకు సమాధానంగా బైట గొడవమరీ ఎక్కువైంది

ఆఫీసుల కెళ్ళేవేళ దగ్గిర పడుతుండేటప్పటికి అందరికీ వేడి పుట్టుకు రాసాగింది. ఆఫీసుకు లేటైపోతుందేమో అని భయం, అందుకు కారణభూతుడైన బంగారయ్యమీద కోపం - అందరి మనసుల్లోనూ చోటుచేసుకున్నాయ్

ఆడాళ్ళ లోపాల్లోపనే నలిగిపోతుంటే మగాళ్ళు నలుగురూ గుమ్మాల్లోచేరి. సమస్యను చర్చలోకి దింపారు వేళ మించిపోతుంది బంగారయ్య రాలేదు అందరూ ఏదో పనిమీద బైటికి పోవాల్సిన వాళ్ళే ఇంకా అతని రాకకోసమే ఎదురు చూస్తూకూచుంటే చివరికి వాడొస్తాడో రాడో ఒక వేళ వొచ్చినా వొక్కమనిషీ అన్ని కుటుంబాలకే వొక్కసారే ఎలా అందించగలడు నీళ్ళు? ఇంకా అతనిమీద ఆశ పెట్టుక్కూచుంటే ఎవరి పనులకు వాళ్ళు వెళ్ళటం యివ్వాళ జరగటం నష్టం కాబట్టి ఏం చెయ్యటం

నారాయణమూర్తిగారు కళ్ళుతిరిగిపడిపోయారు. పరంధామయ్యగారూ, సీతారామయ్యగారూ కలిసి ఆయన్ని వాళ్ళ గుమ్మంలోకి చేర్చారు. కాని, కళ్ళు తిరిగి పడిపోయిన వ్యక్తి ముఖంమీద చల్లటానికి కాసినిమంచినీళ్ళుచుక్కలేవాళ్ళింట్లో లేకపోయినయ్

పరంధామయ్యగారు పెద్ద గొంతుతో ఎవరింట్లోనన్నా కాసిని మంచినీళ్ళుంటే యివ్వండమ్మా ఈయన పాపం కళ్ళు తిరిగి పడిపోయాడు ముఖంమీద చల్లాలి' అని కేక లేశారు

మా యింట్లో పాత్రలన్నీ ఎప్పుడో ఖాళీ ఐపోయినయ్

చాలామంది 'అయ్యో పాపం!' అని సానుభూతి వెలిబుచ్చారుగాని, ఎవ్వరింట్లోనూ గ్లాసుడు మంచినీళ్ళు లేకపోయినయ్ చివరకి ఒక కన్నతల్లి పిల్లాడు నోటిదగ్గర పెట్టి సగం తాగిన నీళ్ళగ్లాసు బతిమాలి తీసుకొని యిచ్చింది

భజగోవిందంగారు పిచ్చెక్కినవాడిలాసంస్కృత శ్లోకాలు గట్టిగా వల్లించేస్తూ యిట్నుంచటు, అట్నుంచిటు గబగబా తిరిగేస్తున్నాడు

లాభంలేదండీ. ఈ వర్కింగ్ క్లాస్‌ను నమ్ముకుంటే నమ్మకంగా నట్టేట్లో ముంచేస్తారు. రాను వాళ్ళలో సిన్సియారిటీ నశించిపోతోంది తీసుకొంటున్న కూలికి తగినట్టు పనిచెయ్యాలన్న విచక్షణా, ప్రవర్తనలో నిజాయితీ బొత్తిగావుండటం లేదు. ఛీఛీఛా, యూస్‌లెస్ బెగ్గర్స్" అంటూ ముఖ్యంగా బంగారయ్యను దృష్టిలో వుంచుకొని మొత్తం ఆ వర్గాన్నంతట్నీ నిందించసాగాడు పురుషోత్తంరావు.

ఏదో ఫ్యాక్టరీలో గుమాస్తాగా పనిచేస్తున్నాడు పురుషోత్తంరావ్ వర్కింగ్ క్లాస్‌మీద అతనికి మొదట్నుంచీ సదభిప్రాయంలేదు వాళ్ళు తీసుకొంటున్న కూలిడబ్బు సరిపడా ఎప్పుడూ పనిచెయ్యరనీ, యిప్పుడు వాళ్ళకిస్తున్న కూలిరేట్లు సాధ్యమైనంతవరకు తగ్గించటం మంచిదని అంటుంటాడతను. ఆ విషయంలో తరచూ నాతో వాదిస్తుంటాడు గూడాను. ప్రతిసారీ అతని వాదనని ఖండిస్తుంటాన్నేను, ఈసారిగూడా అతని అభిప్రాయం సరైనది కాదనిచెప్దామనిపించింది. కాని, పరిస్థితి బాగోలేదని నాలిక కొసవరకూ వొచ్చినమాట ఆపేసుకున్నాను

'నిజమేనండి డబ్బులు తీసుకున్నప్పుడుండే వుత్సాహం పనిచేసేప్పుడు చూపించరు. ఈనెల్లో యింకా పదిరోజులన్నా కాలేదు. ఇంట్లో యిబ్బందిగా వుంది డబ్బులిప్పించండిబాబూ అంటూ కాళ్ళావేళ్ళా పడ్డాడు నిన్న. ఎప్పుడైనా యివ్వకతప్పదు కదాని నెలాఖర్న యివ్వవలసిన మొత్తం నిన్ననే యిచ్చేశాను. ఇవ్వాళే రావటం ఎగ్గొట్టేశాడు. ఆ విశ్వాసం ఏమన్నా వుందంటారా వాడికిమరి!"

'ఎలావుంటుందండీ విశ్వాసం? అది పుట్టుకతోనే రావాలి ఆకలి నెప్పిలెచిందనీ, అదనీ యిదనీ వారానికి రెండు మూడు సార్లన్నా మా యింటి దగ్గర అన్నం పెట్టించుకు తింటుంటాడు. అవన్నీ యిప్పుడెలా గుర్తుంటాయ్?

'ఎప్పటి దప్పుడే మర్చిపోతుంటారు. మా ఆవిడ ఎన్నిసార్లు ఆవకాయ పచ్చడి పెట్టిందనీ ఆ దగుల్బాజి వెధవకి

మాదచ్చోద్ ముండా కొడుకు— మా యింట్లో మిగిలిన కూరలన్నీ వాడే పట్టుకు పోతుంటాడు కదండి

మరేనండీ మా ఆవిడ కూడా అప్పుడప్పుడిస్తుంటుంది. అడపాదడపా అన్నం కూడా యింటికి పట్టుకుపోతుంటాడు

నీతీ జాతీ వుండదండీ యిలాంటి బుద్ధి తక్కువ రకాలకి. వీళ్ళకంటే కుక్కలు నయం తిన్నందుకు విశ్వాసం చూపిస్తాయ్

ఇలా సాగిపోతోంది చర్చా కార్యక్రమం అందరి నోళ్ళలోనూ బంగారయ్యే నలిగి పోతున్నాడు.

బంగారయ్య ఎప్పుడూ ఎవర్నీ బాధపెట్టలేదు అణకువగా ప్రవర్తించి, అందరి మెప్పుల్నీ పొంది, అవసరాన్ని బట్టి ఏదేనా అడుగుతుంటాడు. ఆ క్వార్టర్సులో వుంటున్న ప్రతివారూ ఎప్పుడో ఏదో యిచ్చేవుంటారతనికి. ఐతే ప్రతిసారీ అలాంటి వాట్ని ధర్మంగా స్వీకరించడు బంగారయ్య. వీల్ని బట్టి ఒకటి రెండు కావుళ్ళు ఎక్కువ పోసేస్తుంటాడు నీళ్ళు. ఒకవేళ ఎప్పుడన్నా ఎవరో ఏదో ధర్మంగా యిచ్చివున్నా అది ప్రతిఫలాపేక్షతోనే యిచ్చామనుకోటం, దాన్ని గురించి యింతగా బాధపడి పోవటం నాకు నచ్చలేదు. ఎవడో ఒళ్ళొంగని బిచ్చగాడికి గుప్పెడు బియ్యంవేసి ధర్మం చేశామని తృప్తి పడటంకంటె, శక్తిని మించి కష్టపడుతున్న బంగారయ్యలాంటివాడికి పట్టెడన్నం పెట్టటంలో నిజమైన తృప్తి, ఆనందం కనిపిస్తాయ్ నాకు.

గడియారంలో ముళ్ళు అలవాటు ప్రకారం తిరగసాగాయ్ నా వాచీలో టైము పది నిముషాలు తక్కువ తొమ్మిదైంది.

వాచీలువున్న వాళ్ళంతా ప్రతి ఐదు నిముషాలకీ ఒకసారి ఆత్రంగా టైము చూసుకోసాగారు.

మంద్ర స్థాయిలో ఆరంభించి, బంగారయ్యను నానా రకాలుగా నిందించి, తారస్థాయినందుకున్న వాళ్ళంతా క్రమంగా జావగారిపోయారు. వేళ మించిపోవటంతో అందరి ముఖాల్లోనూ నిరాశా నిస్పృహలు చోటు చేసుకున్నయ్. ఇంతవరకూ బంగారయ్యను తిట్టుకున్నా, లోలోపల కాస్త లేటుగానైనా అతనొస్తాడనే నమ్మకంవుంది అందరికీ. కాని, యింతవేళ మించిపోయినా అతను వచ్చే సూచన్లు కనిపించక పోయేటప్పటికి యింతవరకు తీవ్ర స్థాయిలో పలికిన గొంతులన్నీ వొక్కసారే చప్పబడిపోయాయ్. నోరుచించుకొని తిట్టటం మానేసి ఎవరికివారే సణుక్కోటం మొదలెట్టారు.

ఎవరిగుమ్మాల్లో వాళ్ళు .. తల పట్టుకొనేవాళ్ళు కణతలు నొక్కుకొనేవాళ్ళు - బాధగా నిట్టూర్చేవాళ్ళు బుగకింద చెయ్యిపెట్టుకొని విచారించేవాళ్ళు - ప్రాణాలన్నీ కళ్ళల్లోకి తెచ్చుకొని ఆశగా బజారువంక చూసేవాళ్ళు.. మొత్తానికి ఆ క్వార్టర్సులో వున్న అన్ని కుటుంబాల్లోనూ ఆత్మీయుడైన వ్యక్తి పోయినంత విషాదం అందరిహృదయాల్లోనూ అలుముకోసాగింది

"ఇవ్వాల్టికింతేనా?' మా ఆవిడ అడిగింది.

"ఏం చెయ్యటం మరి?"

"ఎంతసేపిలా ఎదురుచూస్తూ కూచోటం?"

నేను మాట్లాడలేదు

"బంగారయ్య వుంటున్న యిల్లెక్కడో తెలుసా మీకు?' మళ్ళీ ఆవిడే అడిగింది

"దేనికి?'

'దేనికేమిటి? .. ఓసారి వెళ్ళి అతనసలు వున్నాడో, ఏదేనా వూరెళ్ళాడో సంగతి తెలుసుకొని రావచ్చు ఎంతసేపని పడిగాపులు కాయటం?"

ఆ ఆలోచన నాకూ వచ్చింది, ఐతే బంగారయ్య వుండే లొకాలిటీ తెలుసుకాని, యిల్లు తెలీదు. అక్కడున్నవాళ్ళందర్నీ అడిగాను. అందరూ తెలీదన్నారు. సరే ప్రయత్నిస్తే యిల్లే తెలుసుకో లేకపోతానా అన్న ధీమాతో బట్టలేసుకొని బయల్దేరాను.

దార్లో ఒకరిద్దరు నీళ్ళమోసేవాళ్ళ కనిపిస్తే అడిగాను. వాళ్ళు చెప్పిన గుర్తులు ప్రకారం వెతుక్కుంటూ వెళ్ళాను.

అల్లంత దూరంలో వుండగానే వూహించని దృశ్యం నాకంట పడింది. ఒక తాటాకుల గుడిసె ముందు, గడ్డిపరిచి పడుకోబెట్టారు బంగారయ్యని. ఒక ముసలమ్మ - బంగారయ్య భార్య కాబోలు గుండె బాదుకొంటూ రోదిస్తోంది. దగ్గ

వాళ్ళెవ్వరూ లేనట్టున్నారు. అక్కడికి చేరిన పది పదిహేను మందీ దూరంగా నిలబడి తమ తమ విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు. తలదగ్గర దీపం. పక్కనే కుంపటిమీద వులగం. ఇద్దరు మనుషులు వెదురు కర్రలు కొలిచి ముక్కలు నరుకుతున్నారు.

గిర్రున నాకళ్ళల్లో నీళ్ళుతిరిగినయ్ ఆ దృశ్యాన్ని ఎక్కువసేపు చూడలేకపోయాను. రుమాలుతో కళ్ళు తుడుచుకొంటూ, వెంటనే వెనక్కి తిరిగి పోయాను.

తాళ్ళుద్దుకొంటూ నేను యింటికి చేరేటప్పటికి అంతా నాకోసం ఎదురు చూస్తున్నారక్కడ. కొంద రైతే నాలుగడుగులు ఎదురొచ్చారుగూడాను. నేను వేడున అందరూ ప్రశ్నలవర్షం కురిపించారు. ఎవ్వరి హృదయంలోనూ బంగారయ్యపట్ల సానుభూతిలేదు. అందరి మాటల్లోనూ బంగారయ్యపట్ల నిర్లక్ష్యం. అతని ప్రవర్తనపట్ల కసీ ప్రస్ఫుటంగా ధ్వనిస్తు న్నాయి.

వాళ్ళందరి ప్రశ్నలకీ సమాధానాలు చెప్పాలని పించలేదు నాకు. జరిగినదానికి చాలా బాధగా వుంది నాకు. నా ముఖంమీద విషాదచ్ఛాయలు వాళ్ళెవ్వరూ గుర్తించలేదు. ఇంకా బంగారయ్యను తిడుతూనే, సమాధానాలకోసం కాకుల్లా పొడి చెయ్యసాగారు నన్ను. వాళ్ళకి సమాధానం చెప్పటం యిష్టంలేకపోయినా, యింకా వాళ్ళచేత బంగారయ్యను తిట్టించటం యిష్టంలేక - "ఇంక బంగారయ్య రాడు" అన్నాను.

"ఏం?"

"ఎందుకు రాడు?"

"ఒళ్ళు కొవ్వెక్కిందా?"

"కళ్ళు నెత్తికొచ్చాయా?"

"తిన్న దరగటంలేదా?"

"లేక రేటు పెంచమని సమ్మెచేస్తున్నాడా?"

"ప్రతివాడికీ యిదొక అలవాటై పోయింది."

"ఉద్యోగస్థుడికీ, కూలివాడికీ తేడాలేకుండా పోతోంది."

"వెధవదేశం. వెధవ మనుషులు——"

"ఛీ ఛీ ఛీ ఛీ ఛీ—"

ఎవరికోటికొచ్చినట్టు వాళ్ళనేస్తున్నారు. నాకు ఒళ్ళు మండిపోయింది. పిచ్చెక్కినట్టైపోయింది. వాళ్ళధోరణి సహించలేక పోయాను.

"మీరు మనుషులేనా?" అన్నాను గర్జిస్తున్నట్టుగా.

వాళ్ళు ముఖముఖాలు చూసుకున్నారు.

మీరు మనుషులే. పైగా యింతో అంతో చదువు కున్నారుగూడా. కాని,మీలో మానవత్వంలేదు. తోటి మనిషిని మనిషిగా గుర్తించగల కనీసజ్ఞానం, కష్టాల్లో వున్నవాణ్ని చూసి సానుభూతిని చూపించ గల దయార్ద్రహృదయం, కరుణా, జాలీ మీలో లేవు రోజూవొచ్చే బంగారయ్య యివ్వాళ రాలేదు. నిజమే మనలో చాలామంది వుద్యోగాలుచేస్తున్నవారే. కాజువల్ లీవులూ, ఎరండ్ లీవులూ మన కున్నాయ్ కాని కూలి నాలి చేసుకొనే వాళ్ళకి. బంగా రయ్య లాంటి వాళ్ళకు అలాంటి శలవులు లేవు నెల పొడుగునా నీళ్ళుపోసి ఒక్కనాడు పొయ్యక పోతే ఆనాడు రావాల్సిన డబ్బులు లెక్కకట్టి పిర క్కేస్తాం అలాంటప్పుడు తను ప్రయత్న పూర్వ కంగామానేసి, వొచ్చే డబ్బులెందుకు వదులు కుంటాడు? మన అవసరాలు ఆగి పోతున్నాయన్న ఆరాటమేగాని, అతను రాలేక పోవటానిగ్గల కార

ది

ణం అర్థం చేసుకోగల ఆలోచన లేకపోయిం మనకు. ఒకరోజు కూలి నష్టపోయినంత మాత్రాన బంగారయ్యకి మించి పోయిందేమీ లేదు. ఏదో విధంగా కిందా మీద పడి పొట్ట నింపు కుంటాడు, లేదా పస్తు పడుకుంటాడు. కాని, అతనొక్క రోజు రాకపోతే మన కుటుంబా లన్నీ పిల్లాదిమొదలు పస్తులు పడుకోవటమే కాకుండా, యింకా ఎన్నో బాధలకి గురికావాల్సొం టుంది. అతను మానకుండా వస్తున్నంత కాలం అతని అవసరం మనకెంతుందో మనం గుర్తించం మనం డబ్బిలిస్తున్నాం అతను నీళ్ళు పోస్తున్నాడు డబ్బిలిస్తున్నప్పుడు ఎవడికోసం పోస్తాడు? పైగా మనం ఆదరించి డబ్బిచ్చి నీళ్ళు పోయించుకోక పోతే అతనికి బ్రతుకేలేదు——అన్నట్టు భావిస్తాం కాని. అతనొక్కనాడు రాకపోయేటప్పటికి అతని అవసరం మన కెంతుందో ఒకసారి తెలిసొస్తుంది. మన మీద అతను ఆధారపడి బ్రతుకు తున్నాడన్నది భ్రమఅని తేలిపోగా, మనమే అతని మీద ఆధారపడి వున్నామన్న నగ్నసత్యం బైటపడుతుంది. కాబట్టి నీళ్ళకావిడి మోసేవాడేకదా అని బంగారయ్యని చిరపనభావంతో చూడక్కర్లేదు మనం, ప్రాణులు బ్రతకటానికి నీళ్ళెంత అవసరమో, యిలాంటి దిక్కుమాలిన వూళ్ళలో వుంటున్న మనలాంటి వాళ్ళకి నీళ్ళు మోసేవాళ్ళూ అంతే అవసరం. చేతిలో డబ్బులున్నా, కావాల్సిన సామగ్రి అందు బాటులో లేనప్పుడు ఆ డబ్బు నిరర్థకమే. ప్రస్తుతం ఈ క్షణంలో మనం డబ్బులిస్తామంటే మాత్రం నీళ్ళు పోసేదెవరు? ఎవ్వరు లేరు. ఊరంతా గాలించాలి. ఒక మనిషిని వెతుక్కోవాలి. వాడు నమ్మకస్థుడై వుండాలి. అంతవరకు మన యిళ్ళలో పనులు జరగవే...బంగారయ్య యిన్నాళ్ళూవచ్చాడు మనతో సహకరించాడు, ఇవ్వాళ రాలేదు. ఇంక రాడు, రాలేడు. అత ఏ లోకంలోనే లేడు, ఇప్పటి కైనా నిజం తెలుసుకొని, మీ హృదయాలు ఆర్ద్రమయి, బంగారయ్యపట్ల సానుభూతి యేర్పడితే రండి, మనం అంతా వెళ్ళి అతని అంతిమ యాత్రలో పాల్గొని వద్దాం అతను చనిపోయిం తర్వాతనైనా అతను యిన్నాళ్ళు మనకుచేసిన సేవకు కృతజ్ఞతలు చెల్లించుకుందాం. రండి...

ఉపన్యాస ధోరణిలో సాగిన నా మాటలు విని వాళ్ళంతా చిత్తరపోయారు.



★